శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## వైభవంగా ఆత్మారామునీ ధ్వజారోహణం





**సంగం జూన్ 16 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని సీతా లక్ష్మణ సమేత ఆత్మరామస్వామి వారి సన్నిధిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమైయ్యాయి. ఈనెల 25 వరకు ఈ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నా యి. ఇక్కడ స్వామి వారు భద్రచలంలో లాగా అమ్మవారిని తొడపైన కూర్చోబెట్టుకున్న మూల విరాట్ విగ్రహం ఉండడం విశేషం. ఇక్కడ స్వామి వారిని దర్శించుకున్న వారు భద్రాచలంలో సీతారాముల్ని దర్శించుకున్నట్లు అనుభూతిని పొందుతుంటారు. ఆదివారం స్వామి వారి ధ్వజారోహణం అత్యంత భక్తి శ్రద్దల నడుమ నిర్వహించారు. ధ్వజపటం పైన హనుమంతుని చిత్రపటాన్ని గీసి ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తు ద్వజారోహణం చేశారు. ద్వజారోహణం అనంతరం భక్తులకు కొడిముద్దను అందజేశారు. సంతానం లేని దంపతులు కొడిముద్దను అత్యంత భక్తి శ్రద్దలతో ప్రసాదంగా సేవించారు. పూజా కార్యక్రమాలను వేదగిరి సత్యనారాయణా చార్యులు, వేదగిరి భరత్‌కుమార్, రాజ్‌కుమార్ స్వామి నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ ఇఒ చిల్లకూరు వరప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు.

## వేమిరెడ్డి దంపతులతో మంత్రి ఆనం భేటీ



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త – వైద్యం** రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నగరంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న విపిఆర్ నివాసానికి చేరుకున్న ఆనం రామనారాయణ రెడ్డికి వేమిరెడ్డి దంపతులు స్వాగతం పలికారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఆనంకి వేమిరెడ్డి దంపతులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర మంత్రిగా ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు. అనంతరం వేమిరెడ్డి దంపతులతో ఆనం రామనారాయణ రెడ్డి ప్రత్యేకంగా భేటి అయ్యి వివిధ అంశాలపై చర్చించారు.

## పురపాలక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగూరు



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త – వైద్యం** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రిగా నెల్లూరు నగర శాసనసభ్యుడు పొంగూరు నారాయణ ఆదివారం బాధ్య తలు చేపట్టారు. అమరావతిలోని సచివాలయం బ్లాక్ 2లో ఆయన సతీమణి పొంగూరు రమాదేవి నెల్లూరు జిల్లా పార్లమెంటు నియోజకవర్గ అద్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, నారాయణ విద్యా సంస్ధల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు

## వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మెమొంటోను అందజేసిన అపస్మా



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు జిల్లా అపస్మా నాయకులు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న విపిఆర్ నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అపస్మా నాయకులు అపస్మా మెమొంటోని విపిఆర్‌కి అందజేశారు. అపస్మా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అపస్మా నాయకులు ఆయనకు విజ్ఞాప్తి చేశారు. అనంతరం విపిఆర్ స్పందిస్తూ మీ సమస్యలను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి వెంకటరామయ్య, ట్రెజరర్ కృష్ణారావు, కోవూరు నియోజకవర్గ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, ట్రెజరర్ రాధికా రెడ్డి, బుచ్చి అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, 25 మంది కోవూరు నియోజకవర్గం పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, జూన్16, ప్రభాతవార్త** :తిరుమల, తిరుపతిలో వేంచేసియున్న శ్రీవెంకటేశ్వరస్వామి ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కృపా కటాక్షంతో ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఆశీస్సులు పొందారు. ఈకార్యక్రమంలో సురేష్ సతీమణి లక్ష్మీప్రవీణ, కుమార్తె ధాత్రి, కాకర్ల తమ్ముడు సునీల్, ఆయన సతీమణి సురేఖ, కుమార్తె అశ్విత, సురేష్ తండ్రి కాకర్ల వెంకటసుబ్బయ్య, తల్లి సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిని రెండున్నరేళ్లలో పూర్తి చేస్తాం



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త – వైద్యం** రెండున్నారేళ్లలో రాజధాని అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖమంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం అమరావతి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పొంగూరు నారాయణ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా సచివా లయానికి చేరుకున్న నారాయణకు అధికారులు, టిడిపి నాయకులు, రైతులు, జేఏసినేతలు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ అమరావతిపై న్యాయస్థానాల్లో వున్న చిక్కులను తొలగించి న్యాయం చేస్తామన్నారు. అధకారులతో చర్చించి పనులు స్టేటస్ తెలుసుకొని ప్రారంభిస్తామన్నారు. టాప్ 5 రాజధానుల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామనిచెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేత రెడ్డి, పలువురు టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## రామనారాయణ రెడ్డిని కలిసిన కలెక్టర్, ఎస్పీలు



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త – వైద్యం** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని ఆదివారం నగరంలోని సంతపేటలో ఉన్న రామ్‌నారాయణ రెడ్డి నివాసంలో కలెక్టర్ ఎంవి హరినారాయణన్, ఎస్పి ఆరిఫ్ హాఫీజ్‌లు మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామనారాయణ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కాసేపు పలు ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్‌ని, జిల్లాలోని శాంతి భద్రతల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు.

## ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన నారాయణ



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త – వైద్యం** పేదలకు దానధర్మాలు చే స్తూ భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను ముస్లీం సోదర సోదరీమణులు అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నెల్లూరు జిల్లా ముస్లీం సోదరులకు, ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలను రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు



నెల్లూరు, జూన్16 ప్రభాతవార్త-విద్య జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆద్వర్యంలో ఆదివారం నగరంలోని స్ధానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడామైదానంలో రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్లకు ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు పల్లంరెడ్డి శ్రీహర్ష, పావురాల వేణు లు మాట్లాడుతు అండర్ 10 విభాగంలో 16మంది, అండర్13 విభాగంలో 421మంది ఎంపికైయ్యారన్నారు. అండర్ 15 బాలికల ఇండియన్ విభాగంలో లాస్య, సిరివెల్లి, హాస్య వర్షిణి, ప్రీతి, కె.మనన్య, సుప్రితలు ఎంపికైయ్యారని, బాలుర ఇండియన్ రౌండ్ విభాగానికి కౌషిద్, హరి శ్రీకర్, మహిదర్, శశాంక్, చక్రీష్‌కుమార్, చరణ్‌లు ఎంపిక కాగా బాలికల రికర్వ్‌రౌండ్ విభాగంలో హారిక, డెలీషా, బాలుర రికర్వ్ రౌండ్ విభాగంలో అక్షయ్, చరిత్, సూర్యతేజ్, జిగ్నేష్, శ్రకర్, బాలుర కాంఫౌడ్ విభాగంలో అశ్విన్, శిరేష్, వరుణ్‌రెడ్డి, వికాస్‌లు ఎంపిక కావటం జరిగిందన్నారు. వీరు అందరూ వీరు అందరూ ఈనెల 22నుండి 24 వరకు విజయవాడలో జరుగు జాతీయస్థాయి పోటీల్లో పాలొ ్గననున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి

**నెల్లూరు క్రైం, జూన్ 15, ప్రభాతవార్త** నగరంలోని వేదయపాలెం, వెంకటాచలం రైల్వే స్టేషన్ల నడుమ రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ప్రమాదం విషయం తెలుసుకున్న నెల్లూరు రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతురాలు సుమారు 60 - 65 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉంటుందని, మెరూన్ కలర్ చీర ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు

## మంత్రి ఆనంను కలిసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మి





**చేజర్ల జూన్ 16 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా నెల్లూరుకి విచ్చేయడంతో ఆదివారం ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే , టిడిపి రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొమ్మ లక్ష్మయ్యనాయుడు మర్యాదపూర్వకంగా ఆనం రామనారాయణరెడ్డిని కలిశారు. శాలువాలతో సత్కరించి పూల బుక్కెలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆత్మకూరు నియోజకర్గంలో పలు సమస్యలపై కొమ్మి మంత్రి చర్చించారు. ఈకార్యక్రమంలో ఆయనతో ఆత్మకూరు నియోజకర్గం టిడిపి సీనియర్‌నాయకులు తాళ్లూరు గిరిప్పనాయుడు, మండల తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపిపిలు అన్నలూరు శ్రీనివాసులునాయుడు, రావి పెంచలరెడ్డి, కొమ్మి సిద్దుల నాయుడు, రావి లక్ష్మీ నరసారెడ్డి, బూదళ్ళ వీరరాఘవరెడ్డి, కొమ్మి రమేష్‌నాయుడు, తలపనేని జయంతుల నాయుడు, దౌపాటి రవీంద్రనాయుడు, అమ్మినేని వెంకటేశ్వర్లునాయుడు, షేక్ సిరాజ్జుద్దీన్, కోనంకి వెంకటేశ్వర్లు, బాబు, చీర్ల వెంకటేశ్వర్లు, చీర్ల వెంకటయ్య, తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా జనసేన విజయోత్సవ ర్యాలీ



**నెల్లూరు, జూన్16 ప్రభాతవార్త-విద్య** జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన అన్నీ స్థానాల్లో అఖండి విజయాన్ని సాధించిన సందర్భంగా ఆదివారం జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కేవిఆర్ సెంటర్ నుండి ప్రారంబమైన ఈ ర్యాలీ ఆర్టీసీ బస్టాండు సెంటర్, విఆర్‌సి, గాంధీబొమ్మ, నర్తకి సెంటర్, కనకమహల్ సెంటర్, బోసుబోమ్మల మీదుగా ఆత్మకూరు బస్టాండ్ వరకు సాగింది. ఈ ర్యాలీలో జనసేన నేతలు, కార్యకర్తలు హోరీగా మోటార్‌సైకిల్లు, కార్లుతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములపాటి అజయ్ కుమార్ మాట్లాడుతు జనసేన పార్టీ విజయం సామాన్యులకు పండుగ లాంటిదన్నారు. దశాబ్ద కాలం పాటూ సాగతించిన పోరాటం అనంతరం తమ పార్టీ దేశంలో మరే ఇతర పార్టీలకు సాధ్యంకాని నూటికి నూరుశాతం ఫలితాలు సాధించటం జరిగిందన్నారు. ఇది తమకెంతో గర్వకారణమన్నారు. రాష్టాన్ని నియంత పాలన నుండి కాపాడేందుకు తమ అధినేత్ పవన్ కళ్యాణ్ అన్నీ పార్టీలను ఏకం చేయటంలో సఫలీకృతులు అయ్యారు. అన్న మాట ప్రకారం ప్రభుత్వ వ్యతిరేఖ ఓటను చీల్చకుండా ఎన్‌డిఏ కూటమికి విజయాన్ని అందించటంలో కీలక భూమిక పోషిచటం గర్వించ దగిన అంశమన్నారు. అలాగే పిఠాపురంలో అధినేత విజయం మరుపురానిదని పేర్కొన్నారు. ప్రజలను హింసిస్తే వచ్చే ఫలితాలు ఇలానే ఉంచామని మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు హితవు పలికారు. రానున్న రోజుల్లో సామాన్యులకు మంచి ఉత్తమ మైన పాలన అందించనున్నారు అనటంలో సందేహం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి గునుకుల కిషోర్, చైతన్య, నూనె మల్లికార్జున యాదవ్, రవికుమార్, కృష్ణారెడ్డి, గుర్రంకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# సియం చంద్రబాబు చేసిన ఐదు సంతకాలతో ప్రజల్లో ఎనలేని ఆనందం !



కావలి, జూన్ 16 ప్రభాతవార్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారం చేపట్టగానే చేసిన ఐదు సంతకాలతో ప్రజల్లో ఎనలేని ఆనందం వచ్చిందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చంద్రబాబునా యుడు శ్రీకారం చుట్టారని తెలిపారు. కావలి ముసు నూరులోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కావ్య మాట్లాడారు. ఎన్నికల హామీల అమలుపై తొలి సంతకాలతో చంద్రబాబు పాలన ప్రారంభమైందన్నారు. భావితరాలకు మంచి భవిష్యత్ కల్పించేందుకు విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయ నియామకాలపై(డిఎస్సీ) చంద్రబాబు మొదటి సంతకం చేశారన్నారు. గత తెలుగుదేశ ప్రభుత్వంలో 2016లో 8 వేల 926 పోస్టులు, 2018లో 7 వేల 902 పోస్టులు మొత్తం కలిపి 16 వేల 828 డిఎస్సీ పోస్టులు ప్రకటించడం జరిగిందన్నారు. నిరుద్యోగులలో ఆనందం వెల్లివిరిసిందన్నారు. ఏట డిఎస్సీ, జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి వాటికి తిలోదకాలు ఇచ్చారన్నారు. నిరుద్యోగులను, యువతను మోసగించాడన్నారు. అప్రజాస్వామికంగా తీసుకొచ్చిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు రద్దు చేసి రెండో సంతకం చేశారన్నారు. అలాగే పేదల పింఛను మొత్తాన్ని 3 వేల నుంచి ఒకేసారికి 4 వేలకు పెంచిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కిందన్నారు. 66 లక్షల మందికి లబ్దిచేకూరుతుందన్నారు. అధికారంలోకి వస్తే ఏప్రిల్ నుంచి పెరిగిన పింఛను అమలు చేస్తామని ఈ మొత్తాన్ని కూడా కలిపి జులైలో 7 వేలు ఇస్తున్నట్లు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పింఛనుపై మూడో సంతకం చేయడంతో వృద్దుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయన్నారు. దివ్యాంగుల పింఛను 4 వేల నుంచి 6 వేలకు పెంచారన్నారు. వారికి బకాయిలతో కలిపి జులైలో 12 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 310 ఇంజనీరింగ్ కళాశాలలు, 1400 డిగ్రీ కళాశాలలు, 267 పాలిటెక్నిక్ కళాశాలలు, 516 ఐటిఐలు వున్నాయన్నారు. వీటి నుంచి ఏటా 4.4 లక్షల మంది విద్యార్థులు బయటకు వస్తున్నారన్నారు. సరైన నైపుణ్యాలు లేక చాలా మంది నిరుద్యోగులుగానే మిగిలిపోతు న్నారన్నారు. అందుచేత పోటీకి అనుగుణంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాల్ని అందిపుచ్చుకునేందుకు యువతకు శిక్షణ ఇచ్చేందుకు స్కిల్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాలకు సంబంధించి యువతలో ఏ మేరకు నైపుణ్యాలు వున్నాయో గుర్తిస్తారన్నారు. పరిశ్రమల అవసరాలు యువతకు వున్న నైపుణ్యాన్ని గుర్తించి అందుకు అనుగుణంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి సియం చంద్రబాబు నాలుగో సంతకం చేసి యువతకు భవిష్యత్ కల్పిస్తున్నారన్నారు. జగన్ రాగానే మూసివేసిన అన్న క్యాంటిన్లను పునరుద్ధరిస్తూ చంద్రబాబు ఐదో సంతకం చేశారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అన్న క్యాంటిన్ల ద్వారా భోజనం, అల్పాహారాన్ని 5 రూపాయలకే అందించి పేదల ఆకలి తీర్చారన్నారు. రుచికరమైన ఆహారాన్ని అందించారన్నారు. టిడిపి ప్రభుత్వానికి బ్రాండ్‌గా నిలిచిన అన్న క్యాంటిన్లను జగన్‌రెడ్డి మూసివేసి పేదల కడుపులు కొట్టాం న్నారు. అన్న క్యాంటిన్లను ప్రారంభించి దశల వారీగా మిగిలిన వాటిని అందుబాటులోకి తేవాలని సియం ఉత్తర్వులు విడుదల చేశారన్నారు. కావలి పట్టణంలో వున్న అన్న క్యాంటిన్‌తో పాటు ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లో మరో అన్న క్యాంటిన్‌ను ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

### ఆక్రమణలు చేసిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు...

కావలి ప్రాంతంలో ప్రభుత్వ ఆస్తుల్ని కబ్జా చేసి అనుభవిస్తున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కాలువలు, కాలువ గట్లు, స్మశాన వాటికలు, గుంట పోరంబోకులు, ప్రభుత్వ స్థలాలు పరిరక్షించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కావలి నియోజకవర్గానికి సేవ చేసే బాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి రుణపడి వుంటానన్నారు. కావలిని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కావలి ప్రాంతంలో సంఘవిద్రోహశక్తుల ఆటలు కట్టించి ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించేలా చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా టిడిపి కార్యాలయం తలుపులు ఎప్పుడు తెరిచివుంటాయన్నారు. దళారులు, మధ్యవర్తులు వుండరన్నారు. ప్రజలు నేరుగా తనను కలవవచ్చునన్నారు. ఏ పేద వాడికి అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు.

### నెల్లూరు జిల్లాకు ఇద్దరు సీనియర్ మంత్రులు...

చంద్రబాబునాయుడు నెల్లూరు జిల్లాకు ఇద్దరు సీనియర్ మంత్రుల్ని నియమించడం ప్రశంసనీయమన్నారు. మున్సిపల్ శాఖా మంత్రిగా పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మంత్రిగా ఆనం రామనారాయణరెడ్డిలకు మంత్రి పదవులు ఇవ్వడం పట్ల అభినందనలు తెలిపారు. నన్ను కలిసేందుకు వచ్చే ప్రజలు శాలువలు, పూలమాలలు, బొకెలు తీసుకు రావద్దన్నారు. మీ కుటుంబ సభ్యుడుగా భావిస్తే చాలని తెలిపారు. కావలి ప్రజలందరం కలిసి కావలిని అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈ సమావేశంలో టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం యాదవ్, టిడిపి నేతలు తిరివీధి ప్రసాద్, తటవర్తి వాసు, బొంతా శ్రీనివాసయాదవ్, శాంతికుమార్, షేక్ షాన్‌వాజ్, దేవరకొండ శ్రీను, ఆళ్ళ శ్రీను, వల్లేరు వెంక

## సాయితేజ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు



**గుడ్లూరు, జూన్ 16, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలంలో ప్రతిభావంతులైన పదో తరగతి విద్యార్థులను యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్టు గుడ్లూరు తరపున గత విద్యా సంవత్సరం నుండి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదివి మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చుటకు నిర్ణయించి మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వారికి తెలియజేసి ఉన్నాము. దానిలో భాగంగా గత విద్యా సంవత్సరం 2022-23లో మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులతో పాటు మంచి ఫలితాలు సాధించిన నలుగురు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అదే విధంగా ఈ విద్యాసంవత్సరం 2023-24లో కూడా మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు మరికొందరు విద్యార్థులను రెండు విభాగాలు (560 నుండి 570వరకు), (550 నుండి 559 వరకు)గా విభజించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆ ట్రస్టు చైర్మన్ అద్దంకి అజయ్ బాబు ఆయన అద్దంకి రాజేశ్వరి ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. 2023-24 విద్యాసంవత్సరం అభినందన కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులు పి.గిరీష్‌కుమార్(మండల స్థానం 586/600) అభ్యుదయ హైస్కూల్, గుడ్లూరు) చలువాది భవ్యశ్రీ(మండల ద్వితీయ స్థానం 576/600, అభ్యుదయ హైస్కూల్ గుడ్లూరు), ఎస్.వేదవైష్ణవి(మండల తృతీయ స్థానం 574/600, అభ్యుదయ హైస్కూల్ గుడ్లూరు), వీరికి వరుసగా రూ.6వేలు, రూ.4వేలు, రూ.3వేలతో పాటు పలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 560-570 విభాగంలో వాడపల్లి లాహిర్(చైతన్య హైస్కూల్), కొల్లిబోయిన చందు, నల్లగంగు నిఖిత వీరికి ఒక్కొక్కరికి రూ.1500లు అందజేశారు. ప్రోత్సాహక బహుమతులు 550-559 విభాగంలో పి.వెంకట నిరంజన్, మోరబోయిన మాధవి, మార్తల మనోజ్ఞ, ఎన్.నాగరాజేశ్వరి, పొలిచర్ల లక్ష్మీగౌరి, మోరబోయిన అనుష్క, కుర్రా లక్ష్మీ మేఘన వీరికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు నగదు అందజేశారు. అభ్యుదయ హైస్కూల్ కరస్పాండెంట్ కలగారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గుడ్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ్‌మోహన్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజమాతదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణీంద్ర, ప్రతిభ కళాశాల ప్రిన్సిపాల్ ఏసుబాబు, చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ దామా సోమా నాయుడు, గుడ్లూరు హైస్కూల్ ఉపాధ్యాయులు రవీంద్ర, పద్మావతి, అభ్యుదయ హైస్కూల్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతును జయప్రదం చేయండి



**వింజమూరు,జూన్16,ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ 30సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్‌లో జులై 7న జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని ఆర్‌అండ్‌బి బంగ్లాలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగపట్ల సింహాద్రి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయకృష్ణమాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాసులు మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అంబేద్కర్ మాదిగలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్‌లో జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతును నిర్వహిస్తారని అందులో భాగంగా జూన్ 1న చీరాలలో జరిగిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి , అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఎస్సీ వర్గీకరణకు పోరాడిన ప్రతి మాదిగ బిడ్డకు ఉద్యమవందనాలు తెలపడంతో పాటు మాదిగల ఆకాంక్ష త్వరలో నెరవేరబోతుంది కావున జులై 7వ తేదీన జరిగే కవాతును చూసి యావత్‌ప్రపంచం మాదిగల వైపు చూసేలా ఉంటుందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నాయకులు నేటి నుండి కవాతును విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు బెజవాడ బాలగురవయ్య, గొల్లపల్లి మోహన్‌రావ్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మందా సుజాత,సుధాకర్, కృష్ణయ్య, తిరుమలేశు, కిరణ్, అర్జున్ , చినపెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమీషనర్ నిర్లక్ష్య రాకపోకలకు అంతరాయం

**కందుకూరు జూన్ 16, ప్రభాతవార్త :** కందుకూరు పట్టణంలోని విప్పగుంట రోడ్డులో చాకలికుంట సమీపాన సిసి రోడ్డు 3నెలలుకిందట పాడైపోయింది. రోడ్డు మద్యంలో పెద్ద గుంట ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బంది కలిగింది .ప్రమాదాలు ఎదురువుతుండడంతో రోడ్డుకు అడ్డంగా కంపవేశారు.దీంతో



ఈ దారిన రాకపోకలు నిలిచిపోయాయి.నిత్యం వందలాది మంది ద్విచక్రవాహనాలు, ఆటోలు, పాదచారులు రాకపోకలు చేస్తుంటారు.వీరంతా ప్రస్తుతం సీసీ రోడ్డు పక్కన అసౌకర్యంగా ఉన్న చాకలికుంటలో నుంచి రాకపోకలు చేస్తున్నారు. రాత్రిళ్ల అనేక మంది పలు ప్రమాదాలకు గురవుతున్నారు. మునిసిపల్ ఆఫీసుకు సమీప దూరంలో గల సమస్యను పరిష్కరించడానికి పెద్దగా ఆర్థిక సమస్యగూడా ఉండదు.పైగా తాత్కాలిక మరమ్మత్తులు కూడా చేయించడం లేదు. విప్పగుంట, తానికొండవారి కొష్టాలు, కందుకూరు-పామూరు వైపు వెళ్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా మునిసిపల్ కమీషనర్ పట్టించుకోలేదు. కనీసం సిబ్బందిని పురమాయించి మరమ్మత్తులు చేయించిన పాపాన పోలేదు.దీంతో ఆయన విధినిర్వహణలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. దీంతో వాహనచోదకులు పాదచారులు అధికారులుతోపాటు పాలకులను నిందిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## కాలం బుజ్జిరెడ్డి సంస్మరణ సభ

**ఆత్మకూరు,జూన్16,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలో ఇటీవల మరణించిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి సంస్మరణ సభను ఆదివారం నిర్వహించారు. ఈసభలో బిజెపి నాయకులు, అన్ని పార్టీల నాయకులు, స్వచ్ఛందసంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా బుజ్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమకు బుజ్జిరెడ్డితో ఉన్న అనుబంధాన్ని, పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. బుజ్జిరెడ్డి ఆకస్మిక మరణం తమను కలిచివేసిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలి : విక్రమ్‌రెడ్డి

**ఆత్మకూరు,జూన్16,ప్రభాతవార్త :** అల్లాహ్ ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జరిగే బక్రీద్‌ను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని , ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. దేవుని పై విశ్వాసంతో సన్మారగ ంలో జీవించాలని, అప్పుడే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనవచ్చని త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ ను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. తమకున్నదాన్లో ఇతరులకు పంచిపెట్టే ధాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ కలుగచేస్తుందన్నారు.



## అడ్డగించింది ఒకరు పేరు మరొకరిదా

**విడవలూరు,జూన్ 16,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో వ్యక్తి స్థలాన్ని అడ్డగించి సాగు చేసుకునే సమయంలో ఆ స్థలంలో చుట్టుపక్కల స్థలానికి హద్దులు ఏర్పరచుకొని అని మాది సొంతమని హద్దు రాయలు ఏర్పరచుకున్నారు.అయితే శనివారం కూలీలతో ఆక్రమించిన వ్యక్తి చుట్టుపక్కల స్తంభాలను కేటాయించి సంఘటన తెలుసుకున్న స్థానిక డిప్యూటీ తాసిల్దార్ భాను ప్రకాష్ సంఘటన చేరుకుని విచారణ చేపట్టారు ఈ ఘటనలో ఆర్ ఐ ఆక్రమంగా అడ్డగించుకున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని చెప్పానని ఎమ్మార్వోకు తెలియజేశారు అయితే తప్పుడు కథనాలు రాస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తించడం పద్ధతి కాదని గిరిజన సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.తప్పుడు రాసే వ్యక్తిపై విచారణ చేపట్టి మండల అధికారులు చర్యలు తీసుకోవాలని మండల నాయకులు అధికారులు కోరుతున్నారు.

## అన్నా క్యాంటీన్ పనులు ఇప్పటికైనా ప్రారంభమయ్యేనా !



**కోవూరు, జూన్16ప్రభాతవార్త :** గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా జిల్లా వ్యాప్తంగా అన్నా క్యాంటీన్‌ల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి 4 ఫిబ్రవరి 2019వ సంవత్సరంలో 35 లక్షల వ్యయంతో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ నేపథ్యంలో పనులు పొందిన కాంట్రాక్టర్ బేస్‌మెంట్ వరకు పనులు చేపట్టారు. ఈలోగా ప్రభుత్వం మారి వైసీపీ ప్రభుత్వం రావడంతో పనులు పొందిన కాంట్రాక్టర్ బిల్లులు రావనే ఉద్దేశంతో పనులు చేయడం ఆపివేశారు. దీంతో గత ఐదు సంవత్సరాలుగా బేస్‌మెంట్ వరకే ఈ అన్నా క్యాంటీన్ భవనం ఉంది. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్ ప్రారంభించేందుకు సంతకం పెట్టడం కూడా జరిగింది. ఈ పరిస్థితుల్లో ఆగిపోయిన అన్నా క్యాంటీన్ పనులు ఇప్పటికైనా ప్రారంభమవుతాయని ఈ ప్రాంత వాసులు ఎదురు చూస్తున్నారు. మూడు పూటల టిఫిన్, భోజనం కలిసి రూ. 15కే ప్రభుత్వం అందజేయనుండడంతో ప్రజల్లో ఈ అన్నా క్యాంటీన్‌పై ప్రత్యేక మక్కువ ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి ఈ భవన నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఈ భవనాన్ని ఉపయోగించుకోరా ?



**కోవూరు, జూన్16ప్రభాతవార్త :** ప్రభుత్వం స్థలంలో ఉన్న ఉపయోగించని బడే కదా వాడుకుంటే ఏమవుతున్న ఉద్దేశంతో గతంలో ఎంతో మందికి విద్యాబుద్ధులు అందించిన ప్రస్తుతం వాడుకలో లేని పాఠశాల భవనాన్ని పశువులు కట్టే మందగా ఉపయోగించుకుంటున్న సంఘటన కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలోని సివిల్ సప్లయిస్ గోదాముల సమీపంలో నెలకొంది. గతంలో ఈ ప్రాంతంలో ఉన్న పాఠశాల భవనం ఎంతోమంది విద్యార్థులకు చదువు చెప్పే భవనంగా ఉండేది. కాలక్రమేనా అది మరమ్మతులకు గురి కావడంతో సమీపంలోనే నూతన భవనాన్ని నిర్మించి అందులోకి పాఠశాలను మర్చారు. గత కాలంగా ఈ భవనం నిరుపయోగంగా ఉండడంతో ఈ ప్రాంత వాసులు దానిని పశువుల పాకగా ఉపయోగించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రస్తుతం ఈ భవనాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## విగ్రహాలు ధ్వంసం చేయడం మంచి సంస్కృతి కాదు



**బుచ్చి జూన్ 16 ప్రభాతవార్త :** ఒకసారి ఒక పార్టీ గెలవచ్చో. మరోసారా మరో పార్టీ గెలవచ్చు. ఏ పార్టీ గెలిచినా విగ్రహాలు ధ్వంసం చేయడం,శిలాఫలకాలు పగలగొట్టడం మంచి సంస్కృతికాదని వైసిపి టౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,ఇప్పగుంట విజయబాస్కర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్.అల్లాబక్ష హితవు పలికారు.విగ్రహాలు పగలగొట్టడం,హింసలకు దిగడం ఇది రాయలసీమ సంస్కృతి మన సంస్కృతి కాదని అన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇటువంటి వారి పైన చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారు కోరారు.కోవూరు నియోజకర్గంలో అనేక సార్లు టిడిపి గెలిచింది, కాంగ్రెస్‌పార్టీ గెలిచింది. కాని ఎప్పుడు ఇలాంటి సంఘటనలు జరగలేదని అన్నారు. కట్టుబడిపాళెం లో శిలాఫలకం ధ్వంసం చేశారు.జొన్నవాడలో వైసిపి నాయకుడు ఇంటిపైకి వెళ్లారు. నడి బస్టాండ్ సెంటర్‌లో వైఎస్‌ఆర్ విగ్రహాం ధ్వం సం చేసేందుకు ప్రయత్నించారు. ఇది సరైన విధానం కాదని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపినాయకులు యరటపల్లి శివకుమార్‌రెడ్డి, యానాధిరెడ్డి, మైనార్టీనాయకులు చిన్నల్లాబక్ష, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, పఠాన్ మహబూభాషా,కంఠా ప్రసాద్‌రాయుడు, మోర్ల భరత్, కడివేటి శ్రీనివాసులు, కౌన్సిలర్ రహమత్, కౌన్సిలర్ బెల్లం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను సత్కరించిన మాలేపాటి

**కావలి, జూన్ 16 ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ నేత మాలేపాటి సుబ్బానాయుడు కలిశారు. మంత్రి ఆనంను దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు. అనంతరం మాలేపాటితో కొద్దిసేపు ముచ్చటించారు. సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిసి మాలేపాటి సత్కరించి అభినందించారు.



## సోమిరెడ్డిని కలిసిన కావలి అర్జునవాడ గ్రామస్తులు



**ముత్తుకూరు,జూన్16,ప్రభాతవార్త :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కృష్ణపట్నం పంచాయతీలోని కావలి అర్జునవాడకు చెందిన టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ,మామిడాల సీనయ్యతో కలిసి శాసనసభ్యులను శాలువాతో సత్కరించారు.

## సాయి సాకేతన్ 4వ వర్ధంతికి రక్తదానం



**కావలి, జూన్ 16 ప్రభాతవార్త :** సాయి సాకేతన్ 4వ వర్ధంతిని పురస్కరించుకొని కావలి రెడ్‌క్రాస్‌లో ఆదివారం రక్తదానం చేశారు. స్వచ్ఛంద రక్తదాత ఇంటూరు నాగేశ్వరరావు తన కుమారుడు సాయి సాకేతన్ జ్ఞాపకార్థంగా ప్రతి ఏడాది మాదిరిగానే కుటుంబ సభ్యులతో, మిత్రులతో కలిసి రక్తదానం చేశారు.ఈ రక్తదాన శిబిరంలో 18 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు లక్ష్మి, అశోక్‌కుమార్, విజిత, లోహిత్, నవీన్‌కుమార్, రాకేష్, సాయిలోకేష్, శివప్రసాద్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు, మందాకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం



**కావలి, జూన్ 16 ప్రభాతవార్త :** విహెచ్‌పిఎస్, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో కావలి పట్టణ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మందాకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి చేవూరు కిరణ్‌కుమార్ మాట్లాడారు. విభిన్నప్రతిభావంతులైన వికలాంగులందరికి 6 వేలు పెన్షన్ ఇవ్వాలని మందాకృష్ణమాదిగ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. స్పందించిన నారా చంద్రబాబునాయుడు 6 వేలు పెన్షన్ పెంచడంతో విభిన్నప్రతిభావంతుల్లో సంతోషం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగ హక్కుల పోరాట సమితి నాయకురాలు నాగమణి, వికలాంగ నాయకుడు సురేష్, రాష్ట్ర ఎంఎల్‌ఎఫ్ నాయకుడు గౌడిపేరు కొండయ్య, మహిళా నాయకురాలు జానకి, కత్తి శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెం.117ను రద్దు చేసి విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలి

**కావలి, జూన్ 16 ప్రభాతవార్త :** జీవో నెం.117ను రద్దు చేసి విద్యావ్యవస్థను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్టాలని బహుజన టీచర్స్ అసోసియేషన్(బిటిఎ) నేతలు కోరారు. ఆదివారం కావలి ముసునూరులోని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని కలిసి ఆయనను దుశ్శాలువతో సత్కరించి పూలబొకె అందజేశారు.అనంతరం వినతి పత్రం అందజేశారు. ప్రాథమిక విద్యా



వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలన్నారు. 12వ పిఆర్సీ త్వరగా అమలు చేయాలన్నారు. 11వ పిఆర్సీ బకాయిలు చెల్లించా లన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా పరిష్కారం కాని ఆర్థిక సర్వీస్ సమస్యలను పరిష్కరిం చడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మణిసుబ్బు, ఎద్దు బ్రహ్మయ్య, యం. ఆనందరావు, జ్ఞానశేఖర్, పి.శివరామయ్య, ఆర్.కోటేశ్వరరావు, ఎ.కిషోర్, టి.శివకృష్ణ, డి.అశోక్, పదర్ల శ్రీనివాసులు, డి.మనోహర్, పి.మహేంద్ర, సుబ్బరాయుడు, యన్.రామయ్య, షేక్ సందాని సాహెబ్, రామకృష్ణ, సూరి పాల్గొన్నారు.

## మాగుంట వెంకట నారాయణ రెడ్డిని కలిసిన శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని సరస్వతి నగర్‌లో ఉన్న నివాసంలో ప్రముఖ కాంట్రాక్టర్ మాగుంట వెంకటనారాయణ రెడ్డి ఇంటికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆత్మీయ పలకరింపులో భాగంగా ఆది వారం వెళ్లారు. ఈ సందర్భంగా రూరల్ ఎ మ్మెల్యేను వారు ఘనంగా సత్కరించారు. వెంకటనారాయణ రెడ్డి, తనయుడు మాగుంట శరత్ చంద్ర రెడ్డి పాల్గొన్నారు.



## కారు, లారీ ఢీ : వ్యక్తి మృతి, ముగ్గురికి గాయాలు



**కోవూరు, జూన్16ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి ఏసీసీ కళ్యాణ మండపం సమీపంలో ఆదివారం సాయంత్రం ఘోర రోడునడ ప్రమాదం చోటు చేసుకుంది. కావలి వైపు నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న కారు అదే దిశగా ప్రయాణిస్తున్న లారీని వేగంగా ఢీకొంది. ఈ సంఘటనలో కారు తోలుతున్న కూరపాటి మురళీమోహన్ తీవ్రగాయాలపాలై కారులోనే ఇరుక్కుపోయాడు. అదే కారులో ఉన్న వారి సతీమణి, కుమార్తె , కుమారుడికి తీవ్రగాయాల య్యాయి. సమాచారం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్



సంటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడి కారులోనే మృతిచెందిన మురళీమోహన్‌ను డోరు పగలకొట్టి మృతదేహాన్ని బయటకు తీశారు. ప్రకాశం జిల్లా గుంటుపల్లి మండలం, బల్లికురవ ప్రాంతానికి చెందిన వీరు ప్రకాశం జిల్లాలో ఆదివారం బయలుదేరారు. ఈ కారులో మురళీమోహన్‌తో పాటు ఇద్దరు పిల్లలు , మహిళ కూడా ఉన్నారు. మహిళకు కూడా తీవ్రగాయాలు కావడంతో ప్రస్తుతం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కార్పొరేటర్ పై పోలీసులకు వాలంటీర్ల ఫిర్యాదు



**నెల్లూరు క్రైం, జూన్ 16, ప్రభాతవార్త :** స్థానిక 21 డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ళ గౌరీ, ఆమె భర్త మొయిళ్ళ సురేష్ రెడ్డిలపై డివిజన్ సంబంధించిన వాలంటీర్లు వేదయపాలెం పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తమ చేత స్థానిక కార్పొరేటర్ మొయిళ్ల గౌరీ, వైఎస్‌ఆర్‌సిపి నేత మోయిళ్ల సురేష్ రెడ్డి తదితరులు బలవంతంగా వాలంటీర్ల పోస్టులకు రాజీనామా చేయించారని, కొంత మంది రాజీనామా చేయమంటే తమను అంతుచూస్తామని బెదిరించారని దీనిపై సమగ్రంగా విచారణ జరిపి న్యాయం జరపాలని పలువురు వాలంటరీలు ఐదవ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ వెంకటనారాయణకు ఆదివారం ఫిర్యాదు చేశారు. వారిద్దరి వల్ల తమ ఉద్యోగాలు పోయామని, జీవనోపాధి లేకుండా ఇబ్బందులు పడుతున్నామని వాలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ చేత బలవంతంగా బెదిరించి రాజీనామాలు చేయడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమకు తిరిగి ఉద్యోగాలు వచ్చేలా చూడాలని, న్యాయం చేయాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## పిల్లలందర్నీ ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి



**బుచ్చి జూన్ 16 ప్రభాతవార్త :** తల్లిదండ్రులందరు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని డాక్టర్ చీదరాల చెన్నయ్య పిలుపునిచ్చారు. నారాయణపురంలో " నేను బడికి పోతా " కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇంటింటికి తిరిగి ఎన్‌రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని అనారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అన్ని అందిస్తుందని ప్రజలందరు ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లల్ని చేర్పించాలని ఆయన కోరారు. ఈనెల 18 వ తేది పాఠశాలలో ఎన్రోల్మెంట్ చేయించుకోవాలని పెరెంట్స్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహకారం అందించిన గ్రామస్తులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎత్తివేతపై నిరసన




**బిట్రగుంట, జూన్ 16 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ఎత్తివేస్తూ టికెట్ బుకింగ్ కార్యాలయాన్ని ప్రైవేటీకరిస్తూ రైల్వే శాఖ తీసుకున్న నిర్ణయానికి నిరసనగా ఆదివారం బోగోలులో రైల్వే అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. బోగోలు ఎల్‌సి గేటు నుండి డాక్టర్ బాబా సాహెచ్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన నిర్వహించి అనంతరం భవిష్యత్ కార్యాచరణపై వివిధ వర్గాలు, ప్రజాసంఘాల నేతల అభిప్రాయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, వర్తక, వ్యాపార సంఘాల సభ్యులు, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్.కె.నూరుద్దీన్ మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే అభివృద్ధికి పూర్వవైభవం కోసం పోరాడుతుంటే దశల వారీగా రైల్వే పరంగా ప్రయాణికులకు వున్న అవసరాల్ని తొలగించడం బాధాకరమన్నారు. వీటిపై త్వరలో భవిష్యత్ కార్యాచరణ కార్యక్రమాన్ని నిర్ణయించుకుని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందుకు రాజకీయాలకు అతీతంగా మన ఊరు అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షుడు బత్తుల రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామీణ వైద్యులు



**కావలి రూరల్, జూన్ 16 ప్రభాతవార్త :** గ్రామీణ వైద్యులకు ఎంతోకాలం నుండి వైద్య సలహాలు, సూచనలు ఇస్తూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న ప్రజా వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుకి కృతజ్ఞతతో వుంటామని కావలి డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిహెచ్‌పిడబ్ల్యుఎ) అధ్యక్షులు పి.రమణయ్య తెలిపారు. కావలి డివిజన్ పిహెచ్‌పిడబ్ల్యుఎ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు పుట్టిన రోజున కలవలేనందున ఆదివారం ఆయనను కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పి.రమణయ్య మాట్లాడుతూ ఎంతో మంది పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తూ తన 87 సంవత్సరాల వయసులో కూడా వైద్య సేవలు కొనసాగిస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్న డాక్టర్ ప్రభాకర్‌నాయుడు నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వుంటూ మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌పిడబ్ల్యుఎ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, ఉపాధ్యక్షులు వంటేరు మస్తానయ్య, యం.దయాకర్‌రావు, డి.విజయ్‌కుమార్, వై.వి.చలపతిరావు, పి.వెంకయ్య, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి



**నెల్లూరు. జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం :** గతంలో సిరి గోల్డ్‌లో పెట్టుబడులు పెట్టి తాము ఎంతో నష్టపోయామని తమకు న్యాయం చేయాలంటూ భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్ర ప్రముఖ రమేష్‌కు సిరి గోల్డ్ బాధితులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నగరంలోని శివాజీ సెంటర్‌లో సిరిగోల్డ్ బాధితులు పలువురు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకి తమ కష్టాలను విన్నవించుకున్నారు. గత ప్రభుత్వంలో సిరిగోల్డ్ బాధితులు పలు పర్యాయాలు మాకు త్వరగా న్యాయం చేయమని విజ్ఞప్తి చేసిన ఆనాటి ప్రభఉత్వం పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఏ కూటమి ఆస్తులు అప్పులు అంచనా వేసేందుకు లిక్విడేటర్‌ని నియమించేందుకు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడైన మిడతల రమేష్‌ని కోరారు. అనంతరం మిడతల రమేష్ మాట్లాడుతూ మీకు నష్ట పరిహారాన్ని చెల్లించేందుకు తనవంతు కృషి చేస్తానని సిరిగోల్డ్ బాధితులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాధిత సంఘ నాయకులు శ్రీధర్, నాగేశ్వర రావు, కృష్ణ, జంబు శ్రీనివాసులు, వెంకటయ్య, వాకటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్16ప్రభాతవార్త :** ప్రాచీన కాలం నుంచి ఎన్నో రుగ్మతలను, రోగాలను నయం చేసే మందులు కేవలం ఆయుర్వేదంలోనే ఉన్నాయని, వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఆయుర్వేదిక్ వైద్యులు గంగాధర్ అన్నారు. కోవూరులోని ఆయుర్వేదిక్ వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయుర్వేదంలో అనేక దీర్ఘకాలిక రోగాలను నయం చేసే సరైన చికిత్స , మందులు ఉన్నాయన్నారు. ఇటీవల కరోనా సమయంలో కూడా ఆయుర్వేద మందుల ద్వారా వారికి నయం కావడమే కాకుండా వారిలో రోగ నిరోధకశక్తిని ఘననీయంగా పెంపుదల చేసేందుకు ఈ ఆయుర్వేద మందులు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. తమ ఆస్పత్రిలో ఏయే రోగాలకు సంబంధించిన రోగులు వస్తున్నారు.. వారికి కావాల్సిన మందులను అంచనా వేసి ప్రభుత్వానికి పంపడంతో అక్కడి నుంచి ఎన్నో రకాల మందులు రావడం జరిగిందని, మధుమేహం, క్యాన్సర్ వంటి రోగాలను కూడా ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని, వీటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

## ఉలవపాడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఉలవపాడు, జూన్ 16 ,ప్రభాతవార్త :** ఉలవపాడు జీవీఎస్‌ఎం గవర్నమెంట్ హైస్కూల్లో ఆదివారం 1990-1991 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నాటి సంగతులను నెమరు వేసుకున్నారు. విద్యా సంవత్సరం తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత 23సంవత్సరాల క్రితం తాము పదో తరగతి వరకు ఈ పాఠశాలలో చదివామని అప్పటి మధుర స్మృతులు, తీపి సంఘటనలు గుర్తుకు వస్తున్నాయని, వాటిని నెమరు వేసుకొని ఆనందిస్తున్నామని ఆ కలయిక తమకు గర్వకారణంగా ఉందని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని, ఈనాటి కలయిక మరుపురానిదని వారు పేర్కొన్నారు. విద్యా బోధన చేసిన గురువులకు భక్తితో ఈ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.ప్రసన్నాంజనేయులు కూడా భక్తితో సన్మానిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐ.ప్రసన్నాంజనేయులు, పద్మావతి, మురళి, విద్యార్థులు స్వయంపాకల గోపికృష్ణ, వేమూరి వెంకన్న, తల్వీసుద్దీన్, ఎద్దు విష్ణు నారాయణ, వాగిచర్ల రాఘవేంద్ర కుమార్, మద్దాలి ఆంజనేయులు, ఎస్‌కే ఏజేష్, సీతామాలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం



**ఉలవపాడు, జూన్ 16, ప్రభాతవార్త :** ఉలవపాడు మండల పరిధిలోని కే.రాజుపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఉలవపాడుకు చెందిన సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ జే.సుష్మిత(ప్రసూతి స్త్రీలు మరియు గర్భ కోశ వ్యాధి నిపుణులు) పాల్గొని ఎల్.రాజుపాలెం మరియు కే.రాజుపాలెం గ్రామంలోని సుమారు 100 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సరయూస్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాల డాక్టర్ రాజుష్ ఉప్పిరెట్ల మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఉలవపాడు మండల పరిధిలోనే కాకుండా ఇతర మండలాల్లో కూడా ప్రతి వారానికి ఒక రోజు ఉలవపాడు సరయూస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో తప్పనిసరిగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించి వారికి మందులు కూడా ఉచితంగా అందజేస్తామని డాక్టర్ రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్16, ప్రభాతవార్త :** చిన్నారులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో అంగన్‌వాడీ బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని, దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలలన్నారు. రమణమూర్తి, అముల్‌రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు అనిత, ఉషా, విద్యాలత, ఆయాలు ఉన్నారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వేమిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేతలు



**వరికుంటపాడు, జూన్ 16, ప్రభాత వార్త :** సాధారణ ఎన్నికల్లో విజయం సాధించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతి రెడ్డిలను వరికుంటపాడు మండల జనసేన అధ్యక్షులు పఠాన్ నాయబ్ రసూల్, మండల సీనియర్ నాయకులు మేడిద వెంకటేశ్వర్లు లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే గా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లు భారీ మెజారిటీతో గెలుపొందడం చాల ఆనందదాయకం అని జనసేన నేతలు పేర్కొన్నారు. ఎంపి గా తనను గెలిపించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరి అండగా ఉంటానని వేమిరెడ్డి తెలిపారని జనసేన నాయకులు పఠాన్ నాయబ్ రసూల్ ,మేడిద వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆంధ్ర విద్యార్థిసంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా మల్లవరపు



**మర్రిపాడు, జూన్16, ప్రభాతవార్త :** ఆదివారం తాడేపల్లి గూడెంలో జరుగుతున్న ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కౌన్సిల్‌సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడిగా మల్లవరపు అశోక్‌రెడ్డిని రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నెల్లూరుజిల్లా మర్రిపాడు మండలం రాంపల్లి గ్రామానికి చెందిన అశోక్‌రెడ్డి మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వివిధ క్రియా శీలక విధులు నిర్వహించి పలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో క్రియా శీలకంగా పనిచేశారు. ఎవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పదవి లభించడంతో ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలంలో పలువురు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## దంతులూరిని పరామర్శించిన కంభం



**వింజమూరు, జూన్16, ప్రభాతవార్త :** ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్, టిడిపి సీనియర్ నాయకులు దంతులూరి వెంకటేశ్వరరావ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ఆదివారం దంతులూరి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. టిడిపి అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ అండ దండలుంటాయన్నారు. త్వరలో పూర్తిస్థాయిలో కోలుకొని పూర్తి ఆరోగ్యంతో ఉంటారని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కలిగిరి మాజీ ఎంపిపి మద్దసాని వెంకటేశ్వరరావ్, రావిపాడు మాజీ సర్పంచ్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీనగర్‌లో టిడిపి నాయకులు సంబరాలు



**ఆత్మకూరు, జూన్16, ప్రభాతవార్త :** ఆత్మకూరు మున్సిపాల్టీ పరిధిలోని 4వ వార్డు నేతాజీ నగర్‌లోఆత్మకూరు ఎమ్మెల్యేగా ఆనం రామనారాయణరెడ్డి గెలిచిన సందర్భంగా, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు క్యాబినెట్‌లో పనిచేయడం ఎంతో సంతోషకరమైన విషయం. ఈసందర్భంగా నేతాజీ నగర్ వాసులు ఏటూరు వెంకటేశ్వర్లు, తంగళ్ళపల్లి కళ్యాణగుత్తి నరసయ్య, వేటూరి శ్రీకాంత్, షేక్ ఆరీఫ్, జి.శ్రీనులు కేక్ చేసి బాణాసంచా పేల్చారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పులిగొర్ల వెంకటసుబ్బయ్య, షేక్ ఖాజాపీర్, షేక్ షరీఫ్, బాలకృష్ణ గౌడ్, షేక్ నాయబ్, వంటేరు మల్లిఖార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీదు శుభాకాంక్షలు తెలిపిన ఇంటూరి నాగేశ్వరరావు



**గుడ్లూరు, జూన్ 16, ప్రభాతవార్త :** ముస్లిం సోదరసోదరీమణులందరికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి గుర్తుగా జరుపుకునేది బక్రీద్ పండుగ, ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని అల్లాహ్ గుర్తించిన రోజు ఇది. ఉన్నంతలో తోటి వారికి సాయం చేయాలని, శాంతి, సహనం, కరుణతో పాటు ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నదే అల్లా ఇచ్చిన సందేశం. ఈ పండుగ రోజున అల్లాహ్ ఆశీస్సులు మీ కుటుంబంపై ఉంటాయని నమ్ముతున్నాను. బక్రీదును ప్రతి ఒక్కరూ ఆనందంతో జరుపుకోవాలని నియోజకవర్గ ముస్లిం సోదరసోదరీ మణులందరిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## గిరిజనులను విస్మరిస్తున్న ప్రభుత్వం



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం :** మైదానం ప్రాంతంలలో నివసిస్తున్న గిరిజనులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్లూరి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బిజేపి జిల్లా కేంద్రం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాదులు, ఎరుకల, సుగాలి నక్కల వారిని వారి సామాజిక అంశాలను సమాజంలో వారి ఆర్థిక స్థితి సోషల్ స్టేటస్ బట్టి ఆజాతులని 1956లో ఎస్టీలుగా గుర్తించబడ్డారన్నారు. అదే ఏజెన్సీ ప్రాంతంలో కొండలలో అటవీ ప్రాంతంలో నివసిస్తున్న అన్ని కులాల వారిని ఎస్టీలుగా గుర్తించి అన్ని విధాలుగా ప్రభుత్వాలు సహాయం అందిస్తున్నారు. ప్రభుత్వ అధికారులకు రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలు ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న వారే గిరిజనులు అని అనుకుంటూ మైదానం ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులను, గిరిజనులుగా గుర్తించడం లేదన్నారు. మైదానం ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యత లేదు. మైదానం ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన సమస్యల గురించి శాసన సభ శాసన మండలి లోక సభ రాజ్య సభలో మాట్లాడే వారే కరువయ్యారన్నారు. మైదానం ప్రాంతంలోని వొక్క ఎంఎల్‌ఏ కానీ ఎంఎల్‌సి కాని, లోకసభ రాజ్యసభ సభ్యుడు కానీ వున్నారా, ఎందుకు ఈ వివక్షతని పొట్లూరు ప్రశ్నించాడు. మైదానం ప్రాంతంలోని గిరిజనులు చేతగాని వారా? ఇప్పటికైనా మైదానం ప్రాంతం గిరిజనులను గుర్తించి వారికి రాజకీయ ప్రాధాన్యత పదవులు నామినేటెడ్ పదవులు అధికారం కల్పించకపోతే మైదానం ప్రాంతం గిరిజనులు ఏకమై రాజకీయ పార్టీల భవిష్యత్తు నిర్ణయించే రోజు దగ్గరలో ఉందని ఆయన హెచ్చరించారు. మైదానం ప్రాంత గిరిజనులను గిరిజనులుగా గుర్తించాలంటే అందరం కలిసికట్టుగా పోరాటాలకు దిగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్



**కావలి, జూన్ 16 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18,19 తేదిలలో బెంగుళూరుకు చెందిన 24/7. ఎఐ కంపెనీ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి తెలిపారు. ఆదివారం ఆయన కళాశాలలో మాట్లాడారు. 2022-23,24 సంవత్సరాలలో డిగ్రీ ఉత్తీర్ణులైన వారు ఈ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొనవచ్చునని తెలిపారు. కస్టమర్ సర్వీస్ అడ్వయిజర్ జాబ్‌కు వార్షిక వేతనం 2.9 లక్షలు నుండి 3.5 లక్షల వరకు వుంటుందన్నారు. డిజిటల్ చాట్ అసోసియేట్ జాబ్‌కు 2.4 లక్షలు నుండి 3 లక్షల వరకు వుంటుందన్నారు. విద్యార్థులు రెస్యూమ్, అన్ని మార్కుల జాబితాల జెరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు తీసుకుని ఎంపికలకు హాజరుకావాలన్నారు. ఈ నెల 17వ తేదిలోగా రిజిష్టర్ చేయించుకోవాల న్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజ్‌కుమార్ తెలిపారు.

## గోవధను అరికట్టండి



**అల్లూరు, జూన్ 16 ప్రభాతవార్త :** గోవధ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదివారం బిజెవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో అల్లూరు పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుత్తా అశోక్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి మురుగా నరేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ గోవధ నిషేధ చట్టం అమలులో వున్న కారణంగా ఎక్కడైనా గోవులను వధిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బక్రీద్ సందర్భంగా గోవలను వధించే కార్యక్రమాన్ని అరికట్టాలని కోరారు. గోవధ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని అల్లూరు పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైయం జిల్లా ఉపాధ్యక్షులు సాయికృష్ణ, కార్యదర్శి కృష్ణసాయి, కిరణ్‌నాయుడు, మల్లికార్జునసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధ విహార్‌లో ధమ్మ ప్రవచన ప్రబోధ



**కావలి రూరల్, జూన్ 16 ప్రభాతవార్త :** కావలి అంబేద్కర్‌నగర్‌లోని బుద్ధవిహార్‌లో ఆదివారం బౌద్ధచార్య సంఘ జ్యోతి పాలేటి పుల్లయ్య బోధి ఆధ్వర్యంలో బుద్ధ, ధమ్మ, సంఘ వందన స్వీకరణ అనంతరం ధమ్మ ప్రవచన బోధన జరిగింది. ఇందులో బుద్ధుడు బౌద్ధ ధమ్మ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 2వ అధ్యాయం, 2వ భాగం, 4వ అంశం అష్టాంగ మార్గం(లేక) సద్ధమ్మ జీవన విధానం ధమ్మ ప్రవచనం తెలియజేయడం జరిగింది. అనంతరం జనపథం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విహార్ ఉపాసక, ఉపాసికులకు న్యూట్రిన్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాసిక, ఉపాసకులు పూజల జయప్రకాష్, పూజల మమత, వంశీ, మదన్, జీవన్, కృష్ణ, ఉదయభాస్కర్, మాచర్ల, విహార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగమ్మ సన్నిధిలో పొంగళ్లు

**బిట్రగుంట, జూన్ 16 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని గంగతిప్పపై వేంచేసి వున్న గంగమ్మ తల్లి జాతరలో భాగంగా ఆదివారం తమ మొక్కుబడులతో పాటు పొంగళ్లు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, కావలి పట్టణ బిజెపి అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందంలు పాల్గొనగా ఆలయ నిర్వాహకుల తరపున మండల బిజెపి అధ్యక్షులు నూకసాని శ్రీనివాస యాదవ్ దంపతులు ఆహ్వానితుల్ని సన్మానించారు.

## సమస్యల పరిష్కారానికి మంత్రిని పిలిపిస్తా : ఎమ్మెల్యే



**కందుకూరు జూన్ 16, ప్రభాతవార్త** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌ను కందుకూరకు తీసుకవస్తానని స్దానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు బీటీఏ ఉపాధ్యాయులకు భరోసా ఇచ్చారు. ఆదివారం కందుకూరు డివిజన్ బహుజన టీచర్స్ అసోయియేషన్ ఆధ్వర్యంలో పలువురు నేతలు ఎమ్మెల్యే ఇంటూరిని తెదేపా కార్యాలయంలో కలిశారు. ఇటీవల ఎన్నికల్లో ఘన విజయం సాధించినందుకు ఆయనకు అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్రనేతలు కె.మోహనరావు , సంగా మహేంద్ర, కట్టా రమేష్ తదితరులు మాట్లాడుతూ పెండింగులో ఉన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. గత ప్రభుత్వంలాగా ఉపాధ్యాయలుపై వేధింపులు లేకుండా చూడాలని, 117జీవో రద్దుచేయాలని, పెండింగులోని ఆర్దిక బకాయిలు చెల్లించాలని, 12వ పీఆర్‌సీ లేదా మధ్యంతర భృతి ఇప్పించాలని, సర్వీసు రీత్యా ఎదురవుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే సమస్యలపై ఉపాధ్యాయులతో చర్చించి పరిష్కారానికి రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్‌ను కందుకూరుకు త్వరలో తీసుకవస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీటీఏ నాయకులు కొచ్చర్ల వెంకటేశ్వర్లు, వలేటి మాలకొండయ్య, శివ, శ్రీనివాసులు, మెండా వెంకటరావు, సూర్యనారాయణ, మధుసూధనరావు, భగత్‌సింగ్, సుబ్రహ్మణ్యం, చొప్పర కొండలరావు, కె.కోటయ్య, పీడీ రవీంద్ర, కసుకుర్తి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులను సత్కరించిన జెడ్పిటిసి రావెళ్ళ



**వరికుంటపాడు, జూన్ 16, ప్రభాతవార్త :** నెల్లూరు ఎంపిగా అధ్భుత విజయాన్ని అందుకున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి లను ఆదివారం వరికుంటపాడు జెడ్పిటిసి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర, మండల టీడీపీ సీనియర్ నాయకులు అంద్రా బాలగురవారెడ్డి, తూర్పు కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ ఏనుగు వెంకటేశ్వర్లురెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర జిల్లాలో తనదైన శైలిలో వ్యవహారించి ఉమ్మడి అభ్యర్దుల విజయంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాత్ర కీలకమైనదని అని అన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వరికుంటపాడు మండలం అభివృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో దుత్తలూరు టీడీపి నాయకులు చేజర్ల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆనం ఇంట సందడి
## శుభాకాంక్షలు తెలిపిన అధికార, రాజకీయ ప్రముఖులు



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్ర దేవాలయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆనం రామనారాయణ రెడ్డి తొలిసారిగా నెల్లూరు వచ్చిన సందర్భంగా నగరంలోని సంతపేటలో ఉన్న ఆయన నివాసం వద్ద సందడి నెలకొంది. ఆదివారం పలువురు అధికార, రాజకీయ ప్రముఖులు ప్రజాప్రతినిధులు మంత్రి రామ్ నారాయణ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ సందడి మంత్రిని వెంకటగిరి ఎమ్మెల్యే కోరుకొండ రామకృష్ణ బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రాజకీయాల గురించి చర్చించారు. జిల్లాని అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి ఆనం వివరించారు. దేవాదాయ భూములను కబ్జా కాకుండా కాపాడుతానన్నారు. హిందూ సాంప్రదాయాలు ప్రతిభింబించేలా భక్తులు మనోభావాలు గౌరవించేలా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శిధిలావస్థలో ఉన్న దేవాలయాల జీవోదరణ కృషి చేసి నిధులు మంజూరు చేయిస్తాను మాన్యాల నుంచి దేవాలయాలకు రావాల్సిన ఆదాయం సకాలంలో ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని దేవాలయాల్లో దూపదీప నైవేద్యాలకు సక్రమంగా జరిగేలా కృషి చేస్తామన్నారు. అందుకు అవసరమైన నిధులను విడుదల చేస్తామన్నారు. నగరంలోని శివాలయం, వేణుగోపాల స్వామి, ఇరుకళ పరమేశ్వరమ్మ గుడి, రాజరాజేశ్వరమ్మ వారి దేవస్థానం తదితర దేవాలయాలను అభివృద్ధి చేస్తామన్నారు. దేవాలయాల వద్ద పారిశుధ్య పరిరక్షణ చేపడుతామన్నారు. ఆయనకు అభినందనలు ఆత్మకూరు నియోజకవర్గం నుంచి చోటామోటా నాయకులు భారీ సంఖ్యలో సంత పేటలో ఉన్న ఆయన నివాసానికి చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**నెల్లూరు టౌన్, జూన్ 16, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 29వ డివిజన్ గాంధీనగర్ వీఎంఆర్ నగర్లో నూతనంగా నిర్మించనున్న మసీదుకు నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తది తరులు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ డివిజన్లో స్థానిక ముస్లిం మైనార్టీలు వెంకట్‌రెడ్డి, నగర్ వాసులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డికి సుమారు వెయ్యి ఓట్ల మెజార్టీ అందించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆ ప్రాంత ముస్లిం వాసులకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. స్థానికంగా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ఎప్పుడు అవసరం వచ్చిన తన శక్తి వంచన లేకుం డా సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నేతలు జిలాని, అస్లాం, మౌలాలి, కమిటీ నేతలు హమీద్, మొహిద్దీన్, మహ్మద్, ముజీర్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిసిన సిడిపిఒ



**వింజమూరు, జూన్16, ప్రభాతవార్త** :వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పద్మజాకుమారి , సూపర్‌వైజర్లు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో సిడిపిఒ పద్మజకుమారి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, హైమావతి, ఎస్.సుజాత, శ్రీదేవి, షకీల, డిఇఒ సుధాకర్ లు ఎమ్మెల్యేను కలిసి సాయిబాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈసందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు నూరుశాతం చిన్నారులు హాజరయ్యేలా చూడాలని , గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు.

## కోటంరెడ్డి సోదరులతో భేటి అయిన మంత్రి ఆనం



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డితో ఆదివారం మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. నెల్లూరు మాగుంట లేఔట్‌లోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఈ మేరకు కోటం రెడ్డి సోదరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రికి శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. వరుసగా మూడు సార్లు హ్యాట్రిక్ విజయం సాధించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిని ఆనం అభినందించారు. ఈ సందర్భంగా వారు స్థానిక రాజకీయ అంశాలపై కాసేపు చర్చించుకున్నారు. కోటం రెడ్డి గిరిధర్ రెడ్డి, ఆనం రంగ మయూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కావ్యను సత్కరించిన మీసేవ ఆపరేటర్లు



**కావలి రూరల్, జూన్ 16 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గ శాసనసభ్యులుగా అఖండ మెజార్టీతో విజయం సాధించిన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి)ని ఆదివారం కావలి పట్టణంలోని మీసేవ ఆపరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. కావ్యను దుశ్సాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీసేవ ఆపరేటర్లు ఇటీవల కాలంలో పడుతున్న ఇబ్బందులు గురించి ఎమ్మెల్యేకు తెలియజేశారు. మీసేవ సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కావ్య వారికి హామీ ఇచ్చారు.




## కృతజ్ఞతలు తెలియజేసిన గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్, కళాపరమేశ్వరి నగర్‌లో ఆదివారం పర్యటించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీలు నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా మూడవసారి 35 వేల భారీ మెజారిటీతో గెలిపించిన రూరల్ నియోజకవర్గ ప్రజలకు గిరిధర్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అంకితభావంతో భాధ్యతతో శక్తివంచనలేకుండా పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆగి వున్న అభివృద్ధి పనులను రాబోవు రోజుల్లో పూర్తి చేస్తామని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గెలుపుకు కృషి చేసిన 41వ డివిజన్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. నిత్యం ప్రజల సమస్యలను పరిష్కరించే ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. 41వ డివిజన్‌లో స్థానిక సమస్యలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వర్, పూల సుబ్రమణ్యం, కేసి రామకృష్ణ, ఉచ్చురు సురేష్, రామకృష్ణ, వీరాచారి, సుతారం సురేష్, కొండిశెట్టి సతీష్, వెంకటేశ్వర్లు ఆచారి, మందా పెద్దబాబు, వేణు, ఆదోని వెంకటేశ్వర్లు, శివా, బాలాజీ రెడ్డి, గౌసియా, విజయలక్ష్మి, స్వప్న, షేక్ సూరి తదితరులు పాల్గొన్నారు.

## పైలాన్ విధ్వంసకరులపై చర్యలు చేపట్టాలి



**కావలి, జూన్ 16 ప్రభాతవార్త** కావలి పట్టణ నడిబొడ్డున నిర్మించిన అమృత పథకం పైలాన్‌ని కూ ల్చివేసిన విధ్వంసకరులపై కఠిన చర్యలు గైకొనాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్‌ను భరత్‌కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర మంత్రిగా బా ధ్యతలు చేపట్టిన సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను తన అనుచరులతో విజయవాడలో కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం అమృత పథకం పైలాన్ విషయంపై చర్చించారు. కావలి పట్టణంలో ప్రజలకు శాశ్విత దాహార్తిని తీర్చేందుకు కేంద్ర మంత్రిగా వున్న ముప్పవరపు వెంకయ్యనాయుడు కావలి మున్సిపాల్టీకి అమృత పథకాన్ని మంజూరు చేశారని తెలిపారు. ఆనాటి ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించారన్నారు. కావలి పట్టణ నడిబొడ్డున అమృత పథకానికి గుర్తుగా కావలి ఎయం బేకరీ ఎదురుగా ప్రభుత్వ కార్యాలయాల పక్కన అందంగా పైలాన్‌ను నిర్మించారన్నారు. అయితే ఈ పైలాన్‌ను గత వైసిపి పాలనలో దుర్మార్గులు అధికారుల అండదండలతో రాత్రికి రాత్రి పైలాన్‌ను కూల్చివేశారన్నారు. దోషుల్ని ఇప్పటి వరకు పోలీసులు అరెస్ట్ చేయలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. స్పందించిన మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ పైలాన్ కూల్చివేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని భరత్ తెలిపారు. ఆయన వెంట మంత్రిని కలిసిన వారిలో కొండయ్య, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**నెల్లూరు అర్బన్, జూన్16, ప్రభాతవార్త** జిల్లాలోని ముస్లిం సోదరులందరికీ జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు .దానధర్మాలకు, త్యాగాలకు ప్రతీకగా నిలిచే పండుగల్లో బక్రీద్ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని, జిల్లాలోని ముస్లిం లందరూ భక్తి శ్రద్ధలతో ఆనందంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు. ప్రతి ఒక్కరిపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండి అందరూ సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

## ఐకమత్యంతో జీవించాలి




**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం** సమాజంలో ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉంటూ ఆనందంగా జీవించాలనే గొప్ప సందేశాన్ని ఇచ్చే పండుగ బక్రీద్ అని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి అన్నారు, సోమవారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులందరికి మంత్రి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగాలకు ప్రతీక అయిన ఈద్ అల్ అదా (బక్రీద్) పండుగను ముస్లీం సోదరులందరూ భక్తిశ్రద్ధలతో, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయాన్ని అందిపుచ్చుకుని రాష్ట్ర పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రజలపై ఆ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని మంత్రి ఆకాంక్షిం చారు.

## సోమిరెడ్డి సన్మానించిన పిహెచ్‌పి అసోసియేషన్




**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం** తెలు గుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ శాసన సభ్యు డు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని, ఆదివారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న సోమిరెడ్డి నివాసంలో, కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా పిహెచ్‌పి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, చిట్టూరు వీరయ్య, ఉప్పలపాటి రామదాసు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సోమిరెడ్డితో మంత్రి ఆనం భేటి



నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం సర్వేపల్లి శాసనసభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని ఆదివారం నగరంలోని వేదయపాలెంలో ఉన్న సోమిరెడ్డి నివాసంలో ఆయనని మర్యాద పూర్వకంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కలిశారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆనం రామనారాయణరెడ్డికి ఎదురెళ్లి ఘనంగా స్వాగతం పలికారు. ఆనంకి శాలువా కప్పి పుష్పగుచ్చానందచేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు జిల్లా రాజకీయాలపై కాసేపు చిర్చంచుకున్నారు.

## వేమిరెడ్డి దంపతులను కలిసిన శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలను, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం నగరంలోని నాగుంట లేఔట్‌లో ఉన్న వీపిఆర్ నివాసానికి చేరుకున్న శ్రీధర్ రెడ్డి, ఎంపిగా ఎమ్మెల్యేగా విజయం సాధించిన వేమిరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మర్యాదపూర్వకంగా కలిసారు. ఎంపి, ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన వేమిరెడ్డి దంపతులను ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వేమిరెడ్డి దంపతులతో భేటీ అయిన రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పలు అంశాలపై వారితో మాట్లాడారు.

## మంత్రి సత్యకుమార్‌ని సన్మానించిన అబ్దుల్ అజీజ్



**నెల్లూరు, జూన్ 16, ప్రభాతవార్త - వైద్యం** విజయవాడ రాష్ట్ర సచి వాలయంలోని ఐదవ బిల్డింగ్‌లో ఉన్న వై. సత్యకుమార్ చాంబర్‌లో ఆదివారం వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య శాఖ మంత్రిగా సత్యకుమార్ యాదవ్ బాధ్యతలు చేపట్టారు.

ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గూటూరు మురళీ, కన్నబాబు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్‌కి అబ్దుల్ అజీజ్ శాలువాకప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.